


## కథ

# సావిత్రి కథలో బేతాళుడు

ఆర్. శాంతసుందరి

మూలం: హిందీ కథ; రచయిత: విజయ్

### ఎవరు/మొదటి ప్రమాదం

**ఒక పెద్ద ఊరు. ఆ తాలూకాలో తూర్పువైపూ, పశ్చిమం వైపూ పొలాలు. ఉత్తరదిక్కున కోర్టూ, పోలీస్ స్టేషనూ, దక్షిణాన ఆస్పత్రి, అప్పుడప్పుడూ అక్కడికి డాక్టర్లు వస్తూ ఉంటారు. చాలా ఏళ్ళుగా కాంపౌండరే రోగుల్ని పరీక్షిస్తూ వచ్చాడు. అక్కడి వాచ్‌మెన్ అందరికీ మందులు అందిస్తాడు.**

ఊరి చివరలో బస్తీ, గోడలు సగం కూలిపోతున్న మట్టి ఇళ్ళు, ఆ ఇళ్లల్లోనే ఒకటి సోమోతీది, ఒకటే గది. పదేళ్లక్రితం ఆమె మొగుడు పోయాడు. త్రిలోచన అనే షావుకారి గోడౌన్‌లో క్లర్క్‌గా పనిచేసేవాడు. ట్రక్కు రివర్స్‌లో వెనక్కి రావడం గమనించకుండా బస్తాలు లెక్కపెట్టడంలో మునిగిపోయాడు. ట్రక్కు అతని మీద నుంచి వెళ్లిపోవడం వల్ల చనిపోయాడు. త్రిలోచన్ సావిత్రికి పెళ్ల య్యేవరకూ తల్లీ కూతుళ్ళ పోషణ భారం తను తీసుకుంటానని మాటిచ్చాడు. అప్పుడు సోమోతీ వయసు ముప్పై ఒకటి, సావిత్రికి ఏడెనిమిదేళ్ళు. సోమోతీ మొగుడి అంతిమ క్రియలకి త్రిలోచనే డబ్బిచ్చాడు. పదమూడోరోజు కర్మ చెయ్యడానికి సోమోతీ తన దగ్గరున్న ఒకటీ అరా నగలని అమ్మవలసి వచ్చింది. పచారీ కొట్టువాడు ఇక అప్పుకి సరుకులు ఇవ్వననేసరికి, సోమోతీ త్రిలోచన్ ఇంట్లో బైఠాయించింది. ఆమె అందం షావుకార్ని కాటు వేసింది. "మూలపడి ఉంటే బంగారానికి కూడా తుప్పుపడుతుంది. నా ఇంట్లో ఉండి పనిచెయ్యి నిన్నూ, నీ పిల్లల్నీ నేను పోషిస్తాను" అన్నాడు షావుకారు.

సోమోతీ గోడౌన్‌నీ, ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసునీ తుడిచి శుభ్రం చేసేది. ఖాళీగా ఉన్న సమయంలో టీ, టిఫినూ తయారుచేసే పని కూడా షావుకారు ఆమెకి వప్పజెప్పాడు. ఒకరోజు ఏకాంతంగా దొరికినప్పుడు అతను ఆమెని ఆక్ర మించుకున్నాడు. సోమోతీ మనసులో కృష్ణుణ్ణి ధ్యానించింది. కానీ ఎవరొస్తారు? సినిమాల్లో అయితే కథానాయకుడు సరిగ్గా సమయానికి వచ్చి కాపాడతాడు, కానీ నిజజీవితంలో అలా జరగదు కదా! సావిత్రి భవిష్యత్తు కోసం సోమోతీ అన్నిటినీ భరించింది. తన తలరాత అంతే అని సరిపెట్టుకుంది. గోడౌనూ, ఆఫీసూ ఊడవడంతో పాటు షావుకారు గారింట్లో అంట్లు తోమడానికి కూడా ఆమె ఒప్పుకుంది. రోజూ ఉదయాన్నే సావిత్రిని స్కూల్లో దింపి,

అట్నించటే ఆమె పనిలోకి వెళ్ళేది. మూడుగంటలకి ఇంటికొచ్చి కూడా తెచ్చుకున్న మిగులూ–తగులూ తల్లీకూతుళ్ళిద్దరూ తినేవాళ్ళు. రాత్రిపూట ఆమె 'కిచిడీ' వండుకునేది.

పదోక్లాసువరకే ఉన్న ఆడపిల్లల స్కూల్లో చదివే సావిత్రి పదకొండో క్లాసుకొచ్చేసరికి మగపిల్లలు కూడా చదివే స్కూల్లో చేరవలసి వచ్చింది. అప్పుడు ఆ పిల్ల వయసు పదిహేడు. సోమోతీ ఇంటెడు చాకిరీ చేస్తూ, షావుకారికి తనని తాను సమర్పించుకుంటూ, అన్నీ భరిస్తూ నలభై ఒక్క ఏళ్లకే యాభై ఏళ్లు పైబడ్డ దానిలా తయారైంది. కానీ సావిత్రి అందంగా విరబూసిన పువ్వులా ఉండడం చూసి అందరూ 'తప్పకుండా ఎవరో డబ్బున్నవాడికి పుట్టినవే!' అనేవాళ్ళు. అందం అనేది డబ్బులోంచే పుడుతుందని వాళ్ల ఉద్దేశం కాబోలు. సోమోతీ మనసులోనే భయపడుతూ మొగుడికి క్షమాపణ చెప్పుకునేది. 'ఇదంతా నేను నీ కూతురికోసమే భరిస్తున్నాను. దాన్ని నువ్వే కాపాడాలి' అని చనిపోయిన మొగుడితో మొరపెట్టుకునేది.

**అజ్ఞాత వ్యక్తి/ రెండో ప్రమాదం**

సావిత్రి అందాన్ని చూసి మతిపోని కుర్రాళ్ళు లేరంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. కానీ టీచర్ల కళ్ళు కూడా ఆమె ఒంటిమీదే అతుక్కుని ఉండిపోయేవి. టీచర్ యువకుడైతే పాఠం చెప్పడం మర్చిపోయేవాడు, కుర్రవాళ్ళు నోట్స్ రాసుకోవడం మర్చిపోయేవాళ్ళు. స్కూలు బయట కూడా అందరూ వేడి నిట్టూర్పులు విడవసాగారు. కానీ సావిత్రి వీటన్నిటినీ ఎంతమాత్రం పట్టించుకోలేదు. ఒక సంఘటన జరగకూడనిది జరిగిపోయింది. సావిత్రి క్లాస్ టీచర్ ఒకరోజు ఆ పిల్లని వాటేసుకుని రకరకాల ఆశలు కల్పించాడు. కానీ ఆ పిల్ల గావుకేకలు పెట్టింది. కుర్రాళ్ళు వచ్చారు. ప్రిన్సిపాల్ వచ్చాడు. క్లాస్‌టీచర్ తాసీల్దారు తమ్ముడు. అందువల్ల పైకి పొక్కలేదు. సావిత్రి ఏడుస్తూ ఇంటికెళ్లింది. చనిపోయిన భర్త ఫోటోముందు నిలబడి సోమోతీ ఏడ్చి మొత్తుకుని కూతుర్ని కాపాడమని మొరపెట్టుకుంది. ఏడ్చి ఏడ్చి అలిసిపోయి నిద్రపోయింది.

సావిత్రి మర్నాడు స్కూలుకి భయపడుతూనే వెళ్లింది. ఒక్క కుర్రాడు కూడా ఆమె జోలికి రాలేదు. మర్నాడు ఆదివారం. ఉన్నట్టుండి క్లాస్‌టీచర్ చేతికి కట్టు, దెబ్బలు తిన్న మొహంతో స్కూలుకొచ్చాడు. కళ్ళు దించుకునే అటెండెన్స్ తీసుకున్నాడు. పాఠం చెప్పి వెళ్లిపోయాడు. పక్కవాళ్ళు గుసగుసలు చెప్పుకుంటూంటే సావిత్రికి అర్థమైందేమంటే తన పట్ల చెడ్డగా ప్రవర్తించినందుకు ఎవరో టీచర్ని బాగా తన్ని బైట ఒక్కమాట మాట్లాడినా చంపేస్తానని బెదిరించారని. తాసీల్దారు తమ్ముడు కదా! పోలీస్ ఇన్‌స్పెక్టర్ ఎంత గుచ్చిగుచ్చి అడిగినా టీచర్ ఏమీ చెప్పలేదు. ''ఈ పిల్లెవరో అపురూప రత్నం లాగుందే దీన్ని పట్టడానికి ఉపాయం ఆలోచించాల్సిందే'' అన్నాడు ఇన్‌స్పెక్టర్.

రాత్రి సోమోతీ ఎవరూ వినకుండా వెక్కి వెక్కి ఏడ్చింది. ఇదేం రత్నమో గానీ, ఎవరూ తమ చేతి ఉంగరంలో పొదగడానికి సిద్ధంగా లేరు.

**ఏమో తెలీదు/ మూడో ప్రమాదం**

తాసీల్దారు సహాయ్, జిల్లా అధికారి చెవుల్లో సావిత్రి అందం గురించి అదే పనిగా పొగిడాడు. ''సార్! ఎమ్మెల్యే గారిని ప్రసన్నుణ్ణి చేసుకుంటే మీ ఆవిడ జిల్లా స్కూల్లో సులభంగా ప్రిన్సిపాల్ ఉద్యోగం సంపాదించుకోవచ్చు'' అన్నాడు.

జిల్లా అధికారి, ఎమ్మెల్యే మనసులో కోరిక రేకెత్తించాడు. రాజకీయాల్లో ఎమ్మెల్యే కృష్ణకామరీ పేరు చాలా సంపాదించుకున్నాడు కానీ ఆయన వ్యక్తిగత జీవితం పూర్తిగా దుఃఖమయం. అతని బావమరుదులకి బోలెడంత రికార్డుంది ఇద్దరూ నేరస్తులే. అందుకని వాళ్లకి ఆయన పెద్ద పదవులేవీ ఇవ్వలేకపోయాడు. అలా చెయ్యలేకపోయినందు వల్ల ఆయన భార్య చీటికీ మాటికీ సూటిపోటి మాటలంటూ అవమానిస్తూ ఉంటుంది. ఆయనకి తన బావమరుదుల్ని చూస్తే భయం. పెళ్లాం సోనీ అందగత్తె అంటే అదీలేదు. ఎన్నికల్లో గెలిచినప్పుడు కూడా జీప్‌లో తన పక్కన కూర్చోబెట్టుకుని వెళ్ళే ధైర్యం ఆయనకి లేకపోయింది.

కృష్ణకామరీ మనసులో ప్రేమా, తీరనికోరికలూ దావానలంలా ఆయన్ని కాల్చసాగాయి. ఇక అందరూ వలపన్నారు. సావిత్రి చదివే స్కూల్లోనే పదకొండో క్లాసు పిల్లలందరూ తప్పకుండా రిపబ్లిక్ డే ఫంక్షన్‌లో పాల్గొని తీరవలసిందే అని ఆ స్కూలుకి ఆదేశం జారీ అయింది. పట్నంలోకి రాగానే కుర్రవాళ్లందర్నీ కాంప్‌కి పంపేశారు. సావిత్రితో కలిసి ఐదుగురు ఆడపిల్లలు మిగిలారు. వాళ్లకి జూబ్లీ లాడ్జ్‌లో బస ఏర్పాటుచేశారు. వాళ్లకి కావలసిన బట్టల విషయం చూడడం, వాళ్లకి శిక్షణ ఇవ్వడం, బ్యూటీపార్లర్ నడిపే ఒక జిత్తులమారి స్త్రీకి అప్పగించారు. ఆ నడివయసు స్త్రీ సావిత్రికి జిగేల్‌మనే బట్టలు వేయించింది. అందంగా నడవడం, వయ్యారంగా పక్కకి తిరగడం నేర్పింది. తన అందం చూసుకుని సావిత్రి మనసులో తెగ సంబరపడిపోయేది. అందమైన భవిష్యత్తు గురించి కలలు కంటూ మనసు ఆమెని తొందరపెట్టేది.



సావిత్రితో కలిసి ఐదుగురు ఆడపిల్లలు మిగిలారు. వాళ్లకి కావలసిన బట్టల విషయం చూడడం, వాళ్లకి శిక్షణ ఇవ్వడం, బ్యూటీపార్లర్ నడిపే ఒక జిత్తులమారి స్త్రీకి అప్పగించారు. ఆ నడివయసు స్త్రీ సావిత్రికి జిగేల్‌మనే బట్టలు వేయించింది. అందంగా నడవడం, వయ్యారంగా పక్కకి తిరగడం నేర్పింది. తన అందం చూసుకుని సావిత్రి మనసులో తెగ సంబరపడిపోయేది. అందమైన భవిష్యత్తు గురించి కలలు కంటూ మనసు ఆమెని తొందరపెట్టేది.

జనవరి ఇరవై ఆరోతేదీ రాత్రి ఒక పెద్ద హోటల్‌లో పోటీ జరిగింది. సావిత్రిని విజేతగా ఎంచుకోవాలనుకున్నారు, ఎంచుకున్నారు. షీల్డ్‌తో పాటూ వ్యాపారవేత్తల తరఫునుంచి పదివేల రూపాయలు కూడా ముట్టాయి. అర్ధరాత్రైంది. సావిత్రికి అప్పుడే నిద్రపడుతూ ఉంది. ఇంతలో లాడ్జిలో కరెంట్‌పోయింది. సావిత్రి గది తలుపు దానంతటదే తెరుచుకుంది. గుమ్మంలో అస్పష్టంగా ఒక ఆకారం కనిపించింది. సావిత్రి భయపడిపోయింది. ఇంతలో పక్కనించి టార్చి వెలిగింది. రుమాలు పట్టుకున్న ఒక చెయ్యి ఆ వ్యక్తి ముక్కుని మూసింది. టార్చివెలుగులో చీకట్లో వచ్చిన వ్యక్తి కృష్ణకామరీ అని సావిత్రి గుర్తుపట్టింది. కానీ ఇదేమిటి? రుమాలు పట్టుకున్న చెయ్యి మాయమైపోయిందే తలుపు దానంతటదే మూసుకుంది. అలా భయంతో ముడుచుకుపోయి సావిత్రి ఎప్పుడో నిద్రపోయింది. ఉదయం సామాను సర్దుకుని సావిత్రీ మిగతా పిల్లలూ బస్సెక్కారు. బ్యూటీపార్లర్ నడిపే ఆమె సావిత్రి కేసి దొంగచూపులు చూడసాగింది. బస్సు కదిలింది.

మర్నాడు పేపర్లలో పడ్డ వార్త స్కూల్లో పెద్ద సంచలనాన్ని రేపింది. కృష్ణకామరీ కనబడడం లేదు. రాత్రి పన్నెండు గంటలకి అర్జంట్ పని ఉందంటూ కారులో ఇంటినించి వెళ్లాడు అని అతని భార్య చెప్పింది. ఆ కారు ఒక రోడ్డు ప్రక్క కాలువలో మర్నాడుదయం కనిపించింది. కానీ కృష్ణకామరీ అయిపు లేకుండా మాయమయ్యాడు. పార్టీ ఉద్దేశం ప్రతిపక్షం వాళ్లే ఈ ఘోరమైన నేరానికి బాధ్యులు.

పోలీసులు నలుగురమ్మాయిల్ని ప్రశ్నించారు. కానీ ఆ నలుగురూ తమకేమీ తెలీదని చెప్పారు.

సావిత్రి తెలివైనది. ప్రశ్నకి జవాబుగా తనూ ప్రశ్న వేసింది.''అతని గురించి నాకెందుకు తెలియాలి? నాకూ ఆయనకీ ఏమిటి సంబంధం?''ఈ ప్రశ్నలకి జవాబులు పోలీసుల దగ్గర కూడా లేవు. ఆ తరువాత పోలీసులు మఫ్టీలో ఆ పిల్ల ఇంటిదగ్గర కాపలా కాశారు. ఎవరైనా వస్తే వెంటనే అరెస్టు చెయ్యమని వాళ్లకి ఆర్డర్లు. కానీ ఎవరూ రాలేదు. సావిత్రి తనలో తాను నవ్వుకుని వాడెవరో టార్జానో, సూపర్‌మాన్ అయి ఉంటాడు. లేకపోతే ఎవరైనా రాజకుమారుడేమో అని అనుకుంది.

ఇరవైరోజుల తర్వాత పార్టీ ఆఫీసులో కనిపించాడు కృష్ణకామరీ. పిచ్చివాడిలాగా విరగబడి నవ్వుతూ....జుట్టు పీక్కుంటూ....!

పోలీసులూ, పార్టీ ప్రెసిడెంట్ ఏం జరిగిందని అడిగితే పకపక నవ్వుతూ తెలీదు అన్నాడు.

ప్రతిపక్షం ప్రభుత్వం మీద పాట రాసింది.
'గజ్జెలు ఘల్లున మోగెనుగా!
మదపిచ్చి తలకెక్కెనుగా!'

జిల్లా పార్టీ ఆఫీసు గోడకి ఎవరో రాత్రి ఒక కొత్త బోర్డు తగిలించిపోయారు 'పిచ్చాసుపత్రి'. సావిత్రి మరోసారి తనలో తాను ఆలోచించసాగింది నా గదిలోకి వచ్చింది కృష్ణకామరీయే. అతన్ని ఎవరు ఎత్తుకుపోయారు? నన్నెవరు రక్షిస్తున్నారు? రాత్రి నిద్రపోయేముందు అజ్ఞాతంగా ఉన్న ఆ అదృశ్య వ్యక్తికి మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకుంటూ 'థ్యాంక్యూ రాజకుమారా!' అనుకుంది.

**అశుభం/ నాల్గవ ప్రమాదం**

సావిత్రి ఇలా చెక్కుచెదరకుండా ప్రతిసారీ తప్పించుకోవడం, తమ పరాక్రమానికి పెద్ద గొడ్డలిపెట్టని జిల్లా అధికారీ, ఆఫీసర్లూ, పోలీసులూ అనుకోసాగారు. వరసగా మీటింగ్‌లు జరిగాయి. ఏరియా ఆఫ్ ఎటాక్ (దాడి చెయ్యడానికి అనువైన చోటు)ని బాగా పరిశీలించి నిర్ధారించారు. ఆ డెలిగేషన్‌లోని సదస్యులందరూ త్రిలోచన్ షావుకార్యింటికి వెళ్లారు. జీడిపప్పు, విస్కీ ముందేసుకుని చర్చ ప్రారంభించారు. సావిత్రి మీద తన కన్ను కూడా పడిందని త్రిలోచన్ ఒప్పుకున్నాడు. కానీ తాసీల్దార్ తమ్ముడు దెబ్బలు తినడం, ఎమ్మెల్యే పిచ్చివాడైపోవడం



సోమోతీకి సరిగ్గా అర్థం కాలేదు. ఏమనాలో తెలీక ''నువ్వే కులం?'' అని అడిగింది.

''కులం గురించి అడుగుతున్నారా? నాదే మతమో కూడా నాకు తెలీదు''

''అయితే ఈ పెళ్లి జరగదు''

చూశాక ఆయన సావిత్రి గురించి ఆలోచించడం మానేశాడు.

''మీరేదో ఒకటి చెయ్యక తప్పదు. లేకపోతే అన్ని రూట్లలోనూ లైసెన్స్ లేకుండా నడుస్తున్న మీ ఇరవై బస్సుల్నీ జప్తు చేసేస్తాను అంతే!'' అన్నాడు జిల్లా అధికారి.

షావుకారు కంగారుపడిపోయాడు. తలకాయ బద్దలుకొట్టుకునే సరికి ఒక ఉపాయం తట్టింది. ''మీకు ఉపయోగపడకపోతే నన్నందరూ దేశద్రోహీ అనరూ? మా అన్న చచ్చి ఏ లోకాల్లో ఉన్నాడో? ఆయన కొడుకు సుజాన్.... మందమతి...సావిత్రిని వాడికిచ్చి పెళ్లి చేసేట్టు చూస్తాను'' అన్నాడు త్రిలోచన్ గారపళ్లు బైటపెట్టి నవ్వుతూ.

''బలే బలే త్రిలోచన్!'' అందరూ అతన్ని మెచ్చుకున్నారు. ఆనందంగా కార్లెక్కి వెళ్లిపోయారు.

ఒంటరిగా దొరకగానే సోమోతీని ఆక్రమించుకుని విషయం చెప్పాడు త్రిలోచన్. ''నువ్వూ నీ కూతురూ మహారాణుల్లా ఉండొచ్చు. లేదా....!'' సోమోతీ ఏడ్చింది. కానీ చివరికి ఒప్పుకుంది. పెళ్లి ఏర్పాట్లకీ, పెళ్లికూతురి బట్టలకీ, నగలకీ, త్రిలోచన్ ఆమెకి లక్ష రూపాయలిచ్చాడు.

ఎంతైనా అదంతా ఎక్కడికీ పోదుగా ఇంట్లోనే ఉంటుంది అనుకున్నాడు.

ఈ సంగతి విని సావిత్రి వెక్కివెక్కి ఏడ్చింది. ''కష్టపడి నన్ను పెంచి పెద్దదాన్ని చేశావ్ కసాయి వాడి చేతిలో పెట్టకమ్మా!'' అంది.

''కసాయి అని ఎవరన్నారే? సుజాన్ గంగిగోవులాంటివాడు. చూట్టానికి చక్కగా ఉంటాడు. షావుకారు ఆస్తిలో సగానికి అతనే వారసుడాయె. పెళ్లి చేసుకోగానే అతన్ని నీ కొంగుకి ముడివేసేసుకో!'' అంది సోమోతీ.

తల్లి కూడా తనని ఆసరా చేసుకుని సుఖాలు అనుభవించాలని చూస్తోందని సావిత్రి అనుకుంది. పడుకునేముందు తన అజ్ఞాత రాజకుమారుణ్ణి తలుచుకుంది.

'నా మానం కాపాడావు కదా, ఇప్పుడు నా బ్రతుకుని కూడా ఒడ్డుకు చేర్చు!' అని వేడుకుంది.

పెళ్లిరోజు వచ్చింది. షావుకారిగారి బంగళాని చక్కగా అలంకరించారు. బైట సన్నాయి మేళం. త్రిలోచన్ తలపాగా చుట్టుకుని జిల్లా అధికారికీ, డిఐజికీ, పార్టీ ప్రెసిడెంటుకీ ఇంకా పెళ్లికి వచ్చిన పెద్ద మనుషులకీ సవినయంగా స్వాగతం చెబుతున్నాడు. ఆడవాళ్ళు పెళ్లిపాటలు పాడుతూ వీధిలోకి వచ్చారు. పెళ్లికొడుకు వాళ్ల వెంటే వచ్చాడు. ఇద్దరు మనుషులు సాయం పట్టి అతన్ని గుర్రం మీదికి ఎక్కించారు. టపాకాయలు కాల్చడం మొదలెట్టారు. అదే సమయంలో బంగళా వెనుక వైపున్న గదుల్లోంచి ఢమఢమా చప్పుళ్లతో మంటలు లేచాయి. గుర్రం వెనక కాళ్ల మీద లేచింది. పెళ్లికొడుకు బొక్కబోర్లా పడ్డాడు. జిల్లా అధికారీ, పార్టీ ప్రెసిడెంటూ మిగతా ఆఫీసర్లూ కార్లలోకెక్కి పారిపోయారు. త్రిలోచన్ గాభరాగా ఇంటి వెనక్కి పరిగెత్తేసరికి గోడకూలి దానికింద ఆయన కాలు ఇరుక్కుపోయింది. బ్యాండు మేళం వాళ్ళూ, పెళ్లికొచ్చినవాళ్ళూ అతి కష్టం మీద మంటలు ఆర్పగలిగారు. బంగళా వెనకవైపునున్న ఒక పెద్దగదిలో, షావుకారు పెట్రోల్‌తో నిండిన పీపాలని దాచిపెట్టాడు. అవే పేలిపోయాయి. త్రిలోచన్, సుజానూ ఆస్పత్రిలో చేరారు.

సోమోతీ రాత్రి ఆస్పత్రికి వెళ్లి ఎంతో విచారం వెలిబుచ్చుతూ ''ఇప్పుడిక మళ్లీ ఇంకో ముహూర్తం నిర్ణయించాలేమో కదయ్యా?''అంది.

''ముహూర్తమా? ఎందుకూ? నేనా దురదృష్టవంతురాలిని నా ఇంట్లో అడుగుపెట్టనివ్వను! నీకిచ్చిన డబ్బు నువ్వే ఉంచుకో. నీ మొగుడి ప్రాణాలకి నేనిచ్చే నష్టపరిహారం అనుకో!'' అన్నాడు త్రిలోచన్ గాబరా పడుతూ.

లోలోపల సంతోషిస్తూ బైటికి దుఃఖం నటిస్తూ సోమోతీ ఇంటికెళ్లింది. పొద్దున్నే డబ్బు బ్యాంక్‌లో జమ చెయ్యాలి, పడుకో అని కూతురికి చెప్పి నిద్రపోయింది. సావిత్రి నిద్రపోయేముందు చేతులు రెండూ జోడించి 'థ్యాంక్యూ రాజకుమారా!' అంది.

ఆరోజు రాత్రే ఆ ఊరికి గృహమంత్రి గారొచ్చాడు. పార్టీ అధ్యక్షుడు సభ ఏర్పాటు చేసి జిల్లా అధికారులకి కబురంపాడు. ఎందరో పెద్ద వ్యాపార్లని కూడా సభకి కూడా సభకి పిలిచారు. సావిత్రి విషయంలో ఇంతవరకూ జరిగినదంతా ప్రజాతంత్రానికి పెద్ద దెబ్బ అని తీర్మానించారు. పెద్దెత్తున ఆమెపై కుట్ర చేయడానికి అనుమతి కోరుతూ ముఖ్యమంత్రి గారికి ఒక లేఖ తయారుచేశారు.

**ముగింపుకి ముందు/ఐదో ప్రమాదం**

ఒక పదిరోజులు గడిచాక ఒకరోజు రాత్రి ఎవరో తలుపు తట్టారు. సోమోతీ తలుపుతీసింది. ఎదురుగా ఒక అందమైన యువకుడు నిలబడి ఉన్నాడు. ''ఎవరు నువ్వు?'' అని అడిగింది సోమోతీ.

''నా పేరు చంద్రం. నేనే ఇంతవరకూ సావిత్రిని అన్ని ప్రమాదాలనించీ కాపాడుతూ వచ్చాను'' అన్నాడతను.

''లోపలికి రా!'' అని అతను లోపలికి రాగానే ఆమె తలుపుమూసేసింది. సావిత్రి కూడా లేచింది. ఆ యువకుడిలో ఆమెకి తన కలల్లోని రాజకుమారుడు కనిపించాడు.

''ఇప్పుడెందుకు వచ్చావు? మళ్లీ ఏమైనా ప్రమాదం....?'' సోమోతీ యువకుడిని అడిగింది.

''అబ్బే! అదేంలేదు. నేను సావిత్రిని పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నాను''

''నువ్వేం చేస్తుంటావు?''

''ఇంత చేశాక కూడా ఇంకా అడుగుతున్నారా? ప్రభుత్వం నన్ను దేశద్రోహి అంటుంది. పేదవాళ్ళూ, పీడితులూ నన్ను విప్లవకారుడంటారు''

సోమోతీకి సరిగ్గా అర్థం కాలేదు. ఏమనాలో తెలీక ''నువ్వే కులం?'' అని అడిగింది.

''కులం గురించి అడుగుతున్నారా? నాదే మతమో కూడా నాకు తెలీదు''

''అయితే ఈ పెళ్లి జరగదు''

''అమ్మా తాసీల్దారు కూడా మన కులంవాడే. కులాన్ని బట్టి మనిషి మంచి చెడ్డలు నిర్ణయించలేం. ఇతను నన్ను కాపాడాడు. నాకు భర్త కాగల అర్హత ఇతనికే ఉంది!'' అంది సావిత్రి నిర్భయంగా.

''మీరిద్దరూ మాట్లాడుకుని ఏదో ఒకటి తేల్చి చెప్పండి. నేను రెండుగంటలు పోయాక మళ్ళీ వస్తాను'' అని యువకుడు తలుపు తీసుకుని వెళ్లిపోయాడు.

అతను వెళ్లగానే సావిత్రి ''ఇతనే నా కలల్లోని వీరుడు! నా రాజకుమారుడు! నేన తన్నే పెళ్ళాడతాను. ఎందుకంటే ప్రతిసారీ నన్ను ప్రమాదం నుంచి ఇతనే కాపాడాడు!'' అంది.

''పిచ్చిపిచ్చిగా మాట్లాడకు. ఈరోజు దేశం కోసం, ప్రజల కోసం విప్లవం చేసేవాళ్లందర్నీ దేశద్రోహుల కింద జమకడుతున్నారు. మంత్రులకీ, సైనికులకీ, పోలీసులకీ వాళ్ల వల్ల ఆపద కలుగుతోంది. వాళ్ళు ఏదో ఒకరోజు ఈ విప్లవకారుణ్ణి చంపకుండా వదిలిపెట్టరు. పెళ్ళయ్యాక నువ్వు కూడా వితంతువై ఎప్పుడో ఒకచోట అంట్లు తోముకుంటూ బతుకుతావు. పట్టపగలే నీ చేత అంట్లు తోమించుకునేవాడు నిన్ను పక్కలోకి రమ్మని పీడిస్తాడు. ఆకలీ, సంఘంలో ఒంటిగా ఎలా బతకాలన్న భయం, నిన్ను నోరెత్తనివ్వవు. కోర్టుకెళ్లినా, నువ్వు బలాత్కారానికి గురైనందుకు నీకు న్యాయం జరక్కపోగా నీకు కులట అనే పేరు వస్తుంది''

''కానీ, అమ్మా! ఇతనికన్నా మంచి మొగుడు నాకెక్కడా దొరకడు''

సోమోతీ కూతురికి ప్రపంచ జ్ఞానం, యుగధర్మం చక్కగా నూరిపొయ్యడానికి పూనుకుంది.

**ముగింపు/సంఘటనో లేక దుర్ఘటన కోసం ఎదురుచూపు**

చీకట్లో రచయిత భుజం మీంచి ఎగిరి చెట్టు కొమ్మకి తలకిందులుగా వేలాడిన బేతాళుడు కుతూహలంగా కిందికి చూశాడు. రచయిత ఇదే అదననుకుని కాలికి బుద్ధిచెప్పాడు. అలిసిసొలిసిన ఒక పాఠకుడు చెట్టుకింద అలుపు తీర్చుకుందామని వచ్చి చేరాడు. బేతాళుడు చెంగున అతని భుజం మీదికి దూకి సోమోతీ సావిత్రీ కథ చెప్పి–

''చెప్పు, సావిత్రి చంద్రాన్ని పెళ్లి చేసుకుంటుందా, చేసుకోదా? సరైన సమాధానం చెప్పకపోయావో నీ తల వెయ్యి చెక్కలౌతుంది!'' అన్నాడు.

★